# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...




విలేకరులు కావలెను
వాస్తవ నేస్తం
http://vaasthavanestham.com
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 3 సంచిక : 22 బుధవారం 9 అక్టోబర్ 2024 పేజీలు : 8 వెల : 5/-
Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# మెరిట్‌కూ దక్కలేదు!

డీఎస్సీలో క్వాలిఫైడ్ అభ్యర్థులకు నిరాశ
1:3లో ఎంపికైనా.. ఉద్యోగాలు దక్కని పరిస్థితి
దరఖాస్తుల సమయంలో సరిగా పరిశీలించని పరీక్షల విభాగం
మెరిట్ సాధించిన తర్వాత అర్హులు కారంటూ వెనక్కి పంపిన వైనం
బోరున విలపిస్తూ ఇంటిబాట పట్టిన మహిళా అభ్యర్థులు



## కాంగ్రెస్ గ్యారెంటీల గారడీని హర్యానా ప్రజలు విశ్వసించలేదు

- హర్యానా ఎన్నికల ఫలితాలను చూసైనా.. రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పని చేయాలి : హరీశ్‌రావు
- తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేసిన మోసాన్ని హర్యానా ప్రజలు నిశితంగా గమనించారు.
- కాంగ్రెస్ గ్యారెంటీలు అబద్ధమని హర్యానా ప్రజలు గ్రహించారు : కేటీఆర్




హైదరాబాద్
హర్యానా ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీని హర్యానా ప్రజలు విశ్వసించలేదని ఫలితాలు తేల్చి చెబుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో - మిగతా3లో




## కృత్రిమ నాడీ వ్యవస్థలతో మెషీన్ లెర్నింగ్

- భౌతికశాస్త్రంలో ఈ ఏడాది ఇద్దరికి నోబెల్ ప్రైజ్
- ప్రతిష్ఠాత్మక నోబెల్ ప్రైజ్ గెలుచుకున్న హాప్ ఫీల్డ్, హింటన్
- మెషీన్ లెర్నింగ్ కు పునాది అనదగ్గ విధానాలను అభివృద్ధి చేసిన ఇద్దరు శాస్త్రవేత్తలు
- నోబెల్ ప్రైజ్ కింద రూ.9.23 కోట్ల నగదు బహుమతి

# కమలంలో అందరూ అంతేనా

- ఎవరికి వారే... యమునా తీరే
- లీడర్లు పార్టీని పరుగులు పెట్టిస్తారని భావించింది క్యాడర్
- అయితే తామొకటి తలిస్తే..కీలక నేతలు మరొకటి చేస్తున్నారని క్యాడర్ గుసగుసలు పెట్టుకుంటున్నారట
- ఒకరిద్దరు తప్ప అందరూ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉన్నవారే
- వీరంతా కలిసికట్టుగా పనిచేసిన, వ్యక్తిగతంగా పనిచేసిన ప్రజలను తమ వైపు ఆకర్శించదగ్గ నేతలే.
- ఎనిమిది మంది ఎమ్మెల్యేల్లో రెండు గ్రూపులు ఉన్నాయని, ఎంపీలలో కూడా అదే పరిస్థితి ఉందని పార్టీలో చర్చ



హైదరాబాద్
తెలంగాణలో బీజేపీ ఇద్దరు కేంద్రమంత్రులు సహా 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు, ఓ ఎమ్మెల్సీ, ఒక రాజ్యసభ సభ్యుడితో.. గతానికి ఇప్పటికి బలంగా ఉన్నాం.. లీడర్లు పార్టీని పరుగులు పెట్టిస్తారని భావించింది క్యాడర్. అయితే తామొకటి తలిస్తే..కీలక నేతలు మరొకటి చేస్తున్నారని క్యాడర్ గుసగుసలు పెట్టుకుంటున్నారట. తెలంగాణ బీజేపీ ప్రజాప్రతినిధులుగా ఉన్నవాళ్లలో ఒకరిద్దరు తప్ప అందరూ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉన్నవారే. వీరంతా కలిసికట్టుగా పనిచేసిన, వ్యక్తిగతంగా పనిచేసిన ప్రజలను తమ వైపు ఆకర్శించదగ్గ నేతలే. కానీ ఏ ఇద్దరు ప్రజాప్రతినిధులు కలిసినా పార్టీలో గ్రూపు తగాదాలు సమిసిపోయాయన్న ప్రచారం జరుగుతుంది.అంటే నేతల మధ్య గ్యాప్ ఎంత పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. - మిగతా3లో

## రేవంత్ సర్కార్ తమకు నమ్మక ద్రోహం చేసింది


- మాదిగలకు సీట్లు తగ్గడానికి కూడా రేవంత్ రెడ్డినే కారణం
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు ఎమ్మార్పీఎస్ పిలుపు..
- మాదిగలను నమ్మించి మోసం చేస్తున్నారు
- వర్గీకరణ చేయకుండానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నారు.
- కాంగ్రెస్ సర్కార్‌పై మందకృష్ణ ఫైర్





## ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు

మనోహర్ లాల్ ఖట్టర్
రాష్ట్రానికి ఎంతో చేసిన బీజేపీకి ప్రజలు హ్యాట్రిక్ ఇచ్చారన్న ఖట్టర్
మోదీ పాలసీలు హర్యానా ప్రజలపై సానుకూల ప్రభావాన్ని చూపాయని వ్యాఖ్య
కాబోయే సీఎం ఎవరనే విషయాన్ని పార్లమెంటరీ బోర్డు చూసుకుంటుందన్న ఖట్టర్



## రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం

- రవాణాశాఖలో ఆ మార్పులు.. మంత్రి పొన్నం కీలక నిర్ణయం
- కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ తీసుకొస్తున్నాం
- ఒక్కో సెంటర్‌కు రూ.8 కోట్లు ఖర్చు
- ప్రతి పాఠశాలలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కలిస్తున్నాం
- వచ్చే నెలలో రోడ్డు సేఫ్టీ మంత్
- ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశం ఉండదు
- వాహనాలు కొనుక్కున్నా... వారి పేరు మీద నమోదు చేసుకునే అవకాశం ఉండదు

హైదరాబాద్
రవాణా శాఖలో రెండు మూడు సంస్కరణలు తీసుకువస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మోటారు వాహన చట్టంలో భాగంగా దేశంలో 28 రాష్ట్రాలు ఇప్పటికే సారథి వాహన్ పోర్టల్ అమలు చేస్తున్నాయన్నారు. ఇంటర్ స్టేట్ రిలేషన్స్‌కు ఇబ్బంది వస్తుండడంతో క్షేత్ర స్థాయిలో ఆర్టీవో డీటీవోలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ కూడా సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నట్లు చెప్పారు. జీవో 28 ద్వారా ఇది అమలు చేస్తున్నామని - మిగతా3లో



## ఒమరే జమ్ము కశ్మీర్ సీఎం

- నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ - కాంగ్రెస్ కూటమి హవా
- 90 అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలకు గానూ ఎన్‌సీ కూటమి స్పష్టమైన ఆధిక్యం
- ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రిగా చేసిన విషయం తెలిసిందే
- నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూఖ్ అబ్దుల్లా

# ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాబోధన



- ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు
- అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం
- రాజకీయ లబ్ధి కోసం మూసీ ప్రక్షాళనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

ఖమ్మం:
తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యా ప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో - మిగతా3లో

# ఎగ్జిట్ పోల్స్... మళ్లీ తప్పులు

**న్యూఢిల్లీ :** హర్యానాలో భారతీయ జనతా పార్టీ విజయం అసాధారణంగా కనిపిస్తోంది ఎందుకంటే కౌంటింగ్ ప్రారంభమైన తొలి గంటలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఆధిక్యం ఉంది. కానీ రౌండ్లు ముందుకు వెళ్లే కొద్దీ బీజేపీ పుంజుకుంది. గత ఎన్నికల్లో కూడా సాధ్యం కాని మెజార్టీ మార్క్ ను సాదించింది. ఓ రకంగా ఇది అసాధారణ విజయం ఎందుకంటే బీజేపీ విజయాన్ని ఒక్కరంటే ఒక్కరు కూడా అంచనా వేయలేదు. ప్రసిద్ధి చెందిన మీడియా సంస్థలన్నీ హర్యానాలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని చెప్పాయి. హర్యానాలో అన్ని ప్రసిద్ధి చెందిన ఎగ్జిట్ పోల్స్ సంస్థల అంచనాల్లో కాంగ్రెస్ పార్టీ కనీసం యాభై స్థానాలను గెలుస్తుందని లెక్కలేశాయి.ఆ తర్వాత కొన్ని సంస్థలు 70 వరకూ తీసుకెళ్లాయి. కానీ ఎగ్జాట్ పోల్స్‌లో మాత్రం బీజేపీ దాదాపుగా యాభై సీట్లను సాధించిది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి నలభై సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ సారి మాత్రం అంత కంటే భారీ విజయం సాధించారు. దీంతో ఎగ్జిట్ పోల్స్ మాత్రం తప్పుగా తేలాయి. జన నాయక్ జనతా పార్టీ. 2019లో జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జేజేపీ పార్టీ సంచలనం సృష్టించింది.దుష్యంత్ చౌతాలా ఇండియన్ నేషనల్ లోక్ దళ్ నుంచి విడిపోయి పెట్టుకున్న పార్టీ అది. ఓంప్రకాష్ చౌతాలా మనవడు అయిన దుష్యంత్ చౌతాలా నేతృత్వంలోని పార్టీ పది సీట్లు సాధించింది. 14 శాతం ఓట్లను సాధించింది. ఆ పార్టీ ఇప్పుడు పూర్తిగా బలహీన పడటంతో పాటు సీట్లు, ఓట్లను కూడా భారీగా కోల్పోయింది. ఈ ఓట్లు అన్నీ బీజేపీ కి ట్రాన్స్ ఫర్ అయ్యాయి. ఇది హర్యానా ఎన్నికల్లో గేమ్ ఛేంజర్ గా మారింది. అలాగే అభ్యర్థుల ఎంపిక విషయంలోనూ బీజేపీ హైకమాండ్ మొహమాటానికి పోలేదు. సాధారణంగా హర్యానాలో ప్రభావం చూపే ప్రాంతీయ పార్టీ ఇండియన్ నే,నల్ లోక్ దళ్ కూడా పరిమిత స్థానాలకే పరిమితమయింది. ఫలితంగా బీజేపీ అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. హర్యానాలో బీజేపీ గత పదేళ్లలోఅధకారంలో ఉంది. బోలెడంత అధికార వ్యతిరేకత ఉంది. కానీ దాన్ని క్యాష్ చేసుకవడంలో కాంగ్రెస్ పార్టీ విజయవంతమైంది. అధికారవ్యతిరేకత ఉన్నప్పటికీ ఇతరులకు ఓట్లు వేయడం వృధా అన్న భావనను కల్పించడంలో బీజేపీ విజయం సాధించింది. ఎలా చూసినా ఎలక్షనీరింగ్ చేయడంలో తమను మించిన పార్టీ లేదని బీజేపీ నిరూపించినట్లయింది. బీజేపీ విజయంలో.. ఆ పార్టీ వ్యూహాలదే కీలక పాత్ర. మరోసారి కాంగ్రెస్ వైఫల్యం స్పష్టంగా బయటపడింది.

**హఠాత్తుగా మారిన ఫలితాల సరళి**

ఎగ్జిట్‌పోల్స్ బోల్తాపడ్డాయి. ఎగ్జాట్స్ పోల్స్‌కు విరుద్ధంగా ఫలితాలు వస్తున్నాయి. హర్యానాలో కాంగ్రెస్ ఖాయం అనుకుంటే, కాషాయం దూకుడు పెంచింది. హర్యానాలో




బీజేపీ హ్యాట్రిక్ కొడుతోంది. ఇక జమ్మూ కాశ్మీర్‌లో వచ్చేది బీజేపీ అని ఎగ్జిట్‌పోల్స్ ఊదరగొడితే, ప్రజలు మాత్రం ఇండియా కూటమికే పట్టం కట్టారు. ఈ ఫలితాల్లో ఆసక్తికర పరిణామాలు ఉన్నాయి.భారతీయ జనతా పార్టీ హర్యానాలో వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా పరుగులు పెడుతోంది. ట్రెండ్స్‌లో బీజేపీ 48 స్థానాల్లో ముందంజలో ఉంది. అదే సమయంలో, 2014 నుండి కాంగ్రెస్ వరుసగా మూడో ఎన్నికల్లో ఓడిపోయినట్లు కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైనప్పుడు, కాంగ్రెస్ ట్రెండ్‌లలో 60 సీట్ల మార్కును దాటింది.దీంతో పార్టీ కార్యాలయంలో డప్పులు వాయించడం, స్వీట్లు పంచుకోవడం, బాణసంచా కాల్చి సంబరాలు మొదలు పెట్టారు. అయితే కౌంటింగ్ కొనసాగుతుండగా కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదు.హర్యానాలో ప్రారంభ పోకడలు కాలంతో పాటు ఎలా మారుతున్నాయో చూడవలసి ఉంది. ఎన్నికల ఫలితాలు ఇంకా ఖరారు కానప్పటికీ, బీజేపీ హఠాత్తుగా ఆధిక్యం సాధించిన తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. కాంగ్రెస్ ఓటమికి అతి పెద్ద కారణం ఫ్యాక్షనిజం. కుమారి శైలజ ఆగ్రహం బహిరంగంగానే బయటపడింది. అశోక్ తన్వర్ తిరిగి రావడం కూడా కాంగ్రెస్ నష్టాన్ని నియంత్రించలేకపోయింది. అంతేకాదు కాంగ్రెస్ అనేక స్థానాల్లో 10 సంవత్సరాల అధికార వ్యతిరేకతపై ఆధారపడటం కనిపించింది. ఇది కాకుండా, జూన్ 2024 లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఐదు సీట్లు గెలుచుకునే కాంగ్రెస్ కూడా చాలా ఉత్సాహంగా కనిపించింది.దీనికి తోడు రాజ్యాంగం, లోక్‌సభ ఎన్నికల్లో రిజర్వేషన్ల విషయంలో బీజేపీపై బాకా ఊపిన కాంగ్రెస్ హర్యానాలో అదే ట్రిక్ ప్లే చేసింది కానీ ఇక్కడ మాత్రం బీజేపీ వ్యూహాన్ని బద్దలు కొట్టలేకపోయింది. చాలా మంది కాంగ్రెస్ నేతలు తమ సొంత సీట్లకే పరిమితమయ్యారు. ఇది కాకుండా, ఎన్నికల సమయంలో ఇతర పార్టీల నుండి వారిని చేర్చుకునే అంశం కూడా కొన్ని స్థానాల్లో కాంగ్రెస్‌కు హానికరంగా మారింది. బీజేపీ లబ్ధిదారుల వర్గాన్ని కాంగ్రెస్ చీల్చలేకపోయింది. అంతే కాకుండా కుస్తీలు, రైతుల సమస్య కాంగ్రెస్‌కు ప్రయోజనకరంగా కనిపించలేదు.ముఖ్యంగా కుమారి శైలజా అంశాన్ని బీజేపీ ఎన్నికల్లో ఎక్కువగా ప్రస్తావిస్తూ వచ్చింది. కుమారి శైలజ కోరుకున్నప్పటికీ అసెంబ్లీ టిక్కెట్ రాకపోవడం, సన్నిహితులకు తక్కువ టిక్కెట్లు రావడంతో బీజేపీ పెద్దఎత్తున అస్త్రంగా చేసుకుని ఎదురుదాడికి దిగింది. దళిత నేతలను కాంగ్రెస్ గౌరవించదన్న స్పష్టమైన సందేశం ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ విషయంపై స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఎత్తి చూపడం కనిపించింది. లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని మార్చే కథనాన్ని ఎలా అమలు చేసిందో, శైలజాను బీజేపీ తన కౌంటర్ కథనంగా ఉపయోగించుకుంది. హర్యానాలో బీజేపీ మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. దళితులను తనవైపుకు తీసుకురావడంలో విజయం సాధించినట్లే భావించవచ్చు.ఇక ఉద్యోగాలలో అవినీతి ఆరోపణ ధోరణిని ఆపడానికి బీజేపీ చాలా గట్టిగానే తన బాణీని వినిపించింది. భూపేంద్ర హుడా పదేళ్ల పదవీ కాలంలో డబ్బు చెల్లించి, స్లిప్పుల ఆధారంగానే ఉద్యోగాలు ఇచ్చారని, అంటే సిఫారసుల ఆధారంగానే ఉద్యోగాలు ఇచ్చారని ఎక్స్‌పెండిచర్ స్లిప్‌ల వ్యవహారాన్ని బీజేపీ జనంలోకి తీసుకుపోగలిగింది. ఇది మాత్రమే కాదు, ఈ ఉద్యోగాలు రోహ్తక్ ప్రాంతం. జాట్ కమ్యూనిటీ ప్రజలకు కూడా పరిమితం చేయడాన్ని ప్రస్తావించింది. తమ పదేళ్ల పాలనలో అవినీతి, వివక్ష లేకుండా అన్ని వర్గాలకు ఉద్యోగాలు ఇచ్చామని బీజేపీ పేర్కొంది. ఈ కథనంపై ప్రజల్లో కూడా పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ఈ అంశం కూడా కీలక పాత్ర పోషిస్తుంది.మనోహర్ లాల్ ఖట్టర్ దాదాపు పదేళ్లపాటు హర్యానా ముఖ్యమంత్రిగా ఉన్నారు. అతను పంజాబీకు చెందిన వ్యక్తి. అలాగే జాట్ వర్సెస్ నాన్-జాట్ అనే వాదన తెరపైకి వచ్చింది. అయితే ఎన్నికలకు కొన్ని నెలల ముందు దీన్ని గ్రహించిన భారతీయ జనతా పార్టీ అధిష్టానం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఆయనను తొలగించిన తీరు ప్రజల్లో ఒక రకమైన సానుభూతిని రాబట్టుకోగలిగింది బీజేపీ. ఇలా చేయడం ద్వారా పదేళ్ల ప్రభుత్వ వ్యతిరేకతను తుదముట్టించేందుకు బీజేపీ ప్రయత్నించింది. అతని స్థానంలో ఓబీసీ వ్యక్తి నాయబ్ సింగ్ సైనీకి ప్రాధాన్యత ఇచ్చారు. నయాబ్ సైనీ ఖట్టర్‌కు సన్నిహితుడని, అతనికి ఇష్టమైన వ్యక్తి అని చెప్పొచ్చు. అయితే దీని ద్వారా బీజేపీ రెండు సందేశాలను ఇవ్వడానికి ప్రయత్నించింది. ఒక విషయం ఏమిటంటే, ఇది జాట్ వర్సెస్ నాన్-జాట్, ాఃఅల విధానాన్ని అనుసరించడం దాని ప్రాధాన్యత. రెండవది, దీని ద్వారా మనోహర్ లాల్ ఖట్టర్‌తో సంతోషంగా లేని వారిని ఒప్పించే ప్రయత్నం జరిగింది. ప్రస్తుతం ట్రెండ్స్‌లో ముందున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, దాని వ్యూహం కూడా ఫలించిందని, జాట్ వర్సెస్ నాన్ జాట్ బైనరీలో జాట్‌యేతరులు బీజేపీతోపాటు నిలిచారని భావించవచ్చు.

## పెళ్లికాని ప్రతి మహిళ పబ్లిక్ సొత్తు..

# ఇస్లాం మత బోధకుడి సంచలన కామెంట్స్

ఇస్లాం మత బోధకుడు జకీర్ నాయక్ ఎప్పుడూ వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉంటూ వస్తున్నారు. తరచూ ఏవో వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూనే ఉంటారు. తాజాగా మహిళల గురించి చాలా దారుణంగా మాట్లాడి మరో వివాదానికి తెరలేపారు. ఇంతకూ అతను మహిళల గురించి ఏమన్నారంటే.. ఒక మగాడికి వివాహమైనప్పటికీ మహిళలు అతడిని పెళ్లాడటం ఏమాత్రం తప్పు కాదనే అర్థం వచ్చేలా ఆయన మాట్లాడారు. లేదంటే ఒకవేళ ఒక మహిళ పెళ్లి చేసుకోకుండా అలాగే ఉండిపోతే బజారు మనిషిలా మిగిలిపోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇలా మహిళలను కించపర్చేలా మాట్లాడి జకీర్ నాయక్ మరో వివాదానికి తెర తీశారు. గతంలో మనీ లాండరింగ్‌కు పాల్పడటంతోపాటు, ద్వేషపూరిత ప్రసంగాల ద్వారా తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాడనే ఆరోపణల నేపథ్యంలో జకీర్ నాయక్‌పై భారత ప్రభుత్వం చర్యలకు సిద్ధమైంది. దాంతో 2016లో అతను భారత దేశాన్ని విడిచిపెట్టి మలేషియాకు మకాం మార్చాడు. గత ఎనిమిదేళ్లుగా అతడు ఒక్కసారి కూడా భారత్‌లో అడుగుపెట్టలేదు. అయితే తీవ్ర అభియోగాల నేపథ్యంలో జకీర్ నాయక్‌ను భారత్‌కు రప్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కాగా, జకీర్ నాయక్ ప్రస్తుతం పాకిస్థాన్ పర్యటనలో ఉన్నాడు. ఆ దేశంలోని కీలక నగరాలైన



ఇస్లామాబాద్, కరాచీ, లాహెూర్ సహా పలు ఇతర ప్రాంతాల్లో అతను ఉపన్యాసాలు ఇవ్వనున్నాడు. ఈ క్రమంలోనే ఆయన చేసిన ప్రసంగం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఇస్లాం మతం.. ఒక పురుషుడు ఒకరి కంటే ఎక్కువ మంది మహిళలను పెళ్లాడేందుకు అనుమతిస్తుంది. అంటే అప్పటికే పెళ్లయి భార్య వున్న పురుషుడు మరో మహిళను ఇష్టపడవచ్చు. పెళ్లాడి సంతానాన్ని కూడా పొందవచ్చు. ఇదే విషయాన్ని గుర్తుచేసిన ఇస్లాం మత బోధకుడు జకీర్ నాయక్ ఈ సాంప్రదాయం తప్పేమీ కాదనేలా కామెంట్ చేశారు. పెళ్లికాని స్త్రీకి సమాజంలో గౌరవం లేదని నాయక్ పేర్కొన్నారు. పెళ్లి చేసుకోడానికి అబ్బాయి దొరకకపోతే ఆ అమ్మాయి ముదు రెండు దారులు వుంటాయని, ఒకటి పెళ్లిచేసుకోకుండా మిగిలిపోవడం, రెండోది పెళ్లయిన వ్యక్తిని వివాహం చేసుకోవడమని జకీర్ నాయక్ అన్నారు. అయితే ఇందులో పెళ్లి చేసుకోకుండా వుండిపోవడం కంటే పెళ్లయిన వ్యక్తికి భార్యగా వెళ్లడమే మంచిదని వ్యాఖ్యానించారు. అలాంటి పెళ్లితో ఆమెకు గౌరవం పెరుగుతుందని జాకీర్ నాయక్ అన్నారు. పెళ్లి చేసుకోకుండా వుండిపోయేవాళ్లు 'బజార్ ఔరత్' (బజారు మహిళ) గా మిగిలిపోతారంటూ జకీర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పెళ్ళి కాని మహిళలు పబ్లిక్ ప్రాపర్టీగా అతడు పేర్కొన్నారు. రెండో పెళ్లో లేక మూడో పెళ్లో.. మొత్తానికి పురుషుడితో వుంటేనే మహిళకు గౌరవమని సంచలన వ్యాఖ్యలు చేశారు. గౌరవప్రదమైన స్త్రీలు పెళ్లి చేసుకోడానికే ఇష్టపడతారని అన్నారు. అయితే మహిళల గురించి జకీర్ నాయక్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. అతడిపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అత్యధిక శాతం నెటిజన్‌లు నాయక్ వ్యాఖ్యలు.. స్త్రీలపై ఆయనకున్న ద్వేషాన్ని తెలియజేస్తున్నాయని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు మహిళల హక్కులకు హానికరమైనవని విమర్శించారు.

# రాహుల్ గాంధీ 'జిలేబి' పాచిక అట్టర్ ఫ్లాప్

**న్యూఢిల్లీ:** హర్యానా ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా వినిపించిన రెండు అంశాలు ఒకటి జాట్‌లు రెండు జిలేబీలు కాంగ్రెస్ పార్టీ అయితే ఈ రెండు అంశాలపై గట్టి ఆశలే పెట్టుకుంది. అయితే ఆ ఆశలపై ఓటర్లు నీళ్లు చల్లారు. మంగళవారంనాడు వెలువడిన హర్యానా ఎన్నికల ఫలితాలపై ఈ రెండు అంశాలు ఏమాత్రం ప్రభావం చూపలేకపోయాయి.



**జిలేబీలతో సంబరాలు మొదలుపెట్టి..**

మంగళవారం ఓట్ల లెక్కింపు తొలిరౌండ్లలో కాంగ్రెస్ అధిక్యంలో కొనసాగుతున్నట్టు ఫలితాలు రావడంతో ఢిల్లీలోని కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తలు జిలేబీలు పంచుకుంటూ సందడి చేశారు. అయితే ఆ తర్వాత రౌండ్లలో బీజేపీ దూసుకెళ్లడంతో జిలేబీలు పంచుకోవడం బీజేపీ వంతైంది. బీజేపీ ప్రధాన కార్యాలయానికి పెద్దఎత్తున జిలేబీలకు ఆర్డర్ కూడా ఇచ్చారు.

**రాహుల్ ఎన్నికల ప్రచారాస్త్రం...**

కాగా, హర్యానాలోని గోహనలో తయారయ్యే మాతూరాం 'జిలేబీ'లకు చాలా ప్రత్యేకత ఉంది. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా జిలేబీల ప్రస్తావన చేస్తూ, పెద్దఎత్తున ఈ జిలేబీలను దేశవ్యాప్తంగా తయారు చేసి అమ్మకాలు జరపాలని, విదేశాలకు సైతం వీటిని సరఫరా చేయాలని అన్నారు. జిలేబీ ఫ్యాక్టరీతో మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మాధూరాం జిలేబీలను ఇతర రాష్ట్రాలకు అమ్మడం, విదేశాలకు ఎగుమతి చేస్తే ఆయన ఫ్యాక్టరీలో ఒక రోజుకు 20,000 వేల మందిని 50,000 వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. మాతూరాం వంటి వ్యాపారులు కేంద్ర ప్రభుత్వ పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టీ చర్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అయితే రాహుల్ చెప్పిన జిలేబీ ఫ్యాక్టరీపై బీజేపీ ఛలోక్తులు విసిరింది. జిలేబీలు వేడివేడిగా తయారు చేస్తారని, అసలు ఆ స్వీట్ తయారీ ఎలాగో కూడా కూడా రాహుల్‌కు తెలియదని విమర్శలు గుప్పించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత నెలలో హర్యానాలో జరిపిన ఎన్నికల ప్రచారలోనూ గోహన జిలేబి ప్రస్తావన చేశారు. విపక్ష కూటమి అధికారంలోకి వస్తే వారివద్ద ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులను మార్చే ఫార్ములా ఉందని, మన మాతూరాం జిలేబీకి కూడా ప్రధాని పదవి ఇస్తారేమో అడగాలని మోదీ చమత్కరించారు.

**ఈ జిలేబీ ప్రత్యేకత ఏమిటంటే..?**


గోహనా జిలేబీని 1958లో దివంగత మాతూరాం ప్రారంభించారు. ఇప్పుడు ఆ వ్యాపారాన్ని ఆయన మనుమలు రామన్ గుప్తా, నీరజ్ గుప్తా నడుపుతున్నారు. దేశవాళీ నెయ్యితో ఈ జిలేబీ తయరు చేస్తారు. నోట్లో వేసుకుంటే కరిగిపోయేలే చాలా మెత్తగా ఉంటుంది. 250 గ్రాముల బరువుతో నాలుగు బిలేబీల బాక్సు రూ.320కి అమ్ముతారు. వారం రోజుల పాటు ఈ స్వీట్ నిల్వ కూడా ఉంటుంది. గోహనాలో చాలా పెద్ద ఆహారధాన్యాల మార్కెట్ ఉండటంతో ఇక్కడి రైతులు రోజంతా పొలంపనుల్లో శ్రమిస్తుంటారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ వీరు సేద్యం మానరు. దేశవాళీ నెయ్యితో తయారు చేసే ఈ పెద్ద జిలేబీలు వారికి అవసరమైన కేలరీలను ఇస్తుందని, ఎక్కువ కాలం నిల్వ ఉండే అవకాశం ఉండటంతో ఎప్పుడు కావాలంటే అప్పుడు తినేందుకు వారు వీటిపై ఎక్కువ మక్కువ చూపుతారని రామన్ గుప్తా తెలిపారు. మొదట్లో చిన్న దుకాణంగా ఉండే వీరి వ్యాపారం ఆ తర్వాత బాగా విస్తరించింది. ప్రముఖ రాజకీయ నేతలు సైతం గోహనా వైపు వెళ్లాల్సి వచ్చినప్పుడు తప్పనిసరిగా ఇక్కడకు వచ్చి జిలేబీలు పెద్దఎత్తున ఆర్డర్ ఇస్తుంటారు.

## కోలకత్తా ఆస్పత్రిలో 50 మంది డాక్టర్లు రాజీనామా




**కోల్‌కత్తా :** కొల్‌కతాలోని ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో జరిగిన మెడికల్ విద్యార్థి ఆత్యచార ఘటన దేశ వ్యాప్తంగా దూమారం రేపింది. ఈ ఘటనపై వైద్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అప్పట్లో తీవ్రంగా నిరసన తెలిపారు. వారి నిరసనకు సీఎం మమతా బెనర్జీ దిగి వచ్చిన వారి కోపం తగ్గాలేదు. ఈ ఘటనలో తాజాగా మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనను నిరసిస్తూ జూనియర్ వైద్యులు నిరాహార దీక్షకు పూనుకున్నారు. తాజాగా ఈ దీక్షకు సీనియర్ వైద్యులు, ఫ్యాకల్టీ సభ్యులు తమ మద్దతును తెలిపారు. ఈ నేపథ్యంలో 15 మంది జూనియర్ వైద్యులు నిరాహార దీక్షల్లో పాల్గొని సంపూర్ణ మద్ధతు ప్రకటించారు. ఆర్‌జీ కర్ ఆసుపత్రిలోని 50 మంది సీనియర్ వైద్యులు, ఫ్యాకల్టీ సభ్యులు మూకుమ్మడిగా రాజీనామా చేయడం సంచలనంగా మారింది. ప్రస్తుతం వీరు వారి రాజీనామ పత్రాలపై సంతకం చేస్తున్న వీడియో నెటింట్లో ట్రెండింగ్‌గా మారింది.ఆగస్టు 9న పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో ఓ వైద్య విద్యార్థి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. నిందితులని కఠినంగా శిక్షించాలని దేశవ్యాప్తంగా నిరసనలు వెలువెత్తాయి. మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమైన 12 గంటల నిరాహారదీక్షను జూనియర్ డాక్టర్లు ప్రకటించారు. వారిలో ఆరుగురు 'నిరవధిక' నిరాహార దీక్షకు కూర్చుంటారని ప్రకటించారు. ఇదిలా ఉండగా, ఈ మార్చ్‌కు పోలీసులు ఇంకా అనుమతి ఇవ్వనప్పటికీ, సాయంత్రం సెంట్రల్ కోల్‌కతా కాలేజీ స్క్వేర్ నుంచి నిరసన వేదిక ధర్మతల వరకు సింబాలిక్ ర్యాలీని నిర్వహించడానికి జూనియర్ వైద్యులు సిద్ధమవుతున్నారు.

## కృత్రిమ నాడీ వ్యవస్థలతో మెషీన్ లెర్నింగ్...



భౌతికశాస్త్రంలో ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ ప్రైజ్ కు జాన్ జె హాప్ ఫీల్డ్, జెఫ్రీ ఈ హింటన్ ఎంపికయ్యారు. కృత్రిమ నాడీ వ్యవస్థలతో మెషీన్ లెర్నింగ్ ను సాధ్యం చేసేలా వీరిద్దరూ సిద్ధాంతపరమైన ఆవిష్కరణలకు రూపకల్పన చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను మరింత అభివృద్ధి చేసే దిశగా వీరి కృషికి గాను నోబెల్ ప్రైజ్ వరించింది. హాప్ ఫీల్డ్, జెఫ్రీ హింటన్ భౌతికశాస్త్ర సాధనాల సాయంతో... నేటితరం శక్తిమంతమైన మెషీన్ లెర్నింగ్ కు పునాది అనదగ్గ విధానాలను అభివృద్ధి చేశారని భౌతికశాస్త్రంలో నోబెల్ ప్రదానం చేసే రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వివరించింది.

కాగా, నోబెల్ విజేతలకు రూ.9.23 కోట్ల నగదు బహుమతి లభించనుంది.

ఈ ఏడాది నోబెల్ విజేతల్లో ఒకరైన జెఫ్రీ ఈ హింటన్ ను 'గాడ్ ఫాదర్ ఆఫ్ ఏఐ' గా పిలుస్తారు. టెక్నాలజీ ప్రపంచంలో ఆయన ఎంతో ప్రముఖ వ్యక్తిగా పేరొందారు. గతంలో గూగుల్ లో పనిచేసిన హింటన్ 2023లో ఆ సంస్థను వీడారు. ఆయన బ్రిటీష్ కెనడా జాతీయుడు. ప్రస్తుతం కెనడాలోని టొరంటో యూనివర్సిటీలో పనిచేస్తున్నారు. ఇక, ప్రఖ్యాత అమెరికన్ శాస్త్రవేత్త జాన్ జె హాప్ ఫీల్డ్ నాడీ వ్యవస్థలపై చేసిన పరిశోధనలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ఆయన హింటన్ తో కలిసి అభివృద్ధి చేసిన మెషీన్ లెర్నింగ్ వ్యవస్థ హాప్ ఫీల్డ్ నెట్ వర్క్ గా ప్రఖ్యాతి పొందింది. హాప్ ఫీల్డ్ అమెరికాలోని ప్రిన్స్ టన్ యూనివర్సిటీలో పనిచేస్తున్నారు.

## ఒమరే జమ్ము కశ్మీర్ సీఎం

జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ - కాంగ్రెస్ కూటమి హవా కొనసాగిస్తోంది. 90 అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలకు గానూ ఎన్‌సీ కూటమి స్పష్టమైన ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. మొత్తం 48 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా.. 40 స్థానాలకు ఫలితం తేలింది. మరో ఎనిమిది స్థానాల్లో లీడింగ్‌లో కొనసాగుతోంది. బీజేపీ కేవలం 29 స్థానాలకే పరిమితమైంది. దీంతో జమ్ము కశ్మీర్‌లో త్వరలో కూటమి ప్రభుత్వం కొలువుదీరనుంది. ఈ నేపథ్యంలో జమ్ము కశ్మీర్ తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి ఎవరన్నది నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూఖ్ అబ్దుల్లా తాజాగా ప్రకటించారు. ఓట్ల లెక్కింపులో కూటమి విజయం దిశగా దూసుకెళ్తున్న నేపథ్యంలో ఫరూఖ్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడారు. తదుపరి ముఖ్యమంత్రి తన కుమారుడు ఒమర్ అబ్దుల్లా అని స్పష్టం చేశారు. కాగా, ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రిగా చేసిన విషయం తెలిసిందే.

## ప్రజలు కాంగ్రెస్ ను తిరస్కరించారు

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు దాదాపు ఖరారయింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 46 కాగా... బీజేపీ 50 స్థానాలను గెలుచుకునే దిశగా సాగుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి, హర్యానా మాజీ సీఎం, బీజేపీ సీనియర్ నేత మనోహర్ లాల్ ఖట్టర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని హర్యానా ప్రజలు తిరస్కరించారని చెప్పారు. గత పదేళ్లుగా హర్యానా ప్రజలకు ఎంతో చేసిన బీజేపీకి హ్యాట్రిక్ విజయం కట్టబెట్టారని అన్నారు. ప్రధాని మోదీ పాలసీలు హర్యానా ప్రజలపై ఎంతో సానుకూల ప్రభావాన్ని చూపాయనే మెసేజ్ ను ఈ ఫలితాలు వెల్లడిస్తున్నాయని ఖట్టర్ చెప్పారు. హర్యానా ప్రజలు తెలివైనవారని, పరిణతి ఉన్నవారని కితాబిచ్చారు. నయబ్ సింగ్ సైనీని మళ్లీ సీఎం చేస్తారా? అనే ప్రశ్నకు బదులుగా... దీనిపై పార్లమెంటరీ బోర్డు నిర్ణయం తీసుకుంటుందని... ఈ విషయాన్ని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఇప్పటికే స్పష్టంగా చెప్పారని ఖట్టర్ తెలిపారు. మరోవైపు, ఈ ఏడాది మార్చి వరకు హర్యానా సీఎంగా ఖట్టర్ ఉన్నారు. ఖట్టర్ స్థానంలో నయబ్ ను ముఖ్యమంత్రిగా చేసిన బీజేపీ అధిష్ఠానం... ఖట్టర్ ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుంది.

## ఏడేళ్ల క్రితం 104 ఉపగ్రహాలు ప్రయోగించిన పీఎస్‌ఎల్వీ.. మళ్లీ భూవాతావరణంలోకి రీ ఎంట్రీ

**బెంగుళూరు:** ఏడేళ్ల క్రితం ఇస్రో చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. పీఎస్‌ఎల్వీ-37 రాకెట్ ద్వారా నింగిలోకి 104 ఉపగ్రహాలను పంపారు. ఇప్పుడు ఆ రాకెట్ మళ్లీ భూ వాతావరణంలోకి సురక్షితంగా వచ్చేనట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ తెలిపింది. 2017 ఫిబ్రవరి 15వ తేదీన పీఎస్‌ఎల్వీ-సీ37ను లాంచ్ చేశారు. దాంట్లో కార్టోశాట్-2డీని ప్రధాన పేలోడ్‌గా తీసుకెళ్లారు. 103 శాటిలైట్లను కో-ప్యాసింజెర్స్‌గా తీసుకెళ్లారు. 104 ఉపగ్రహాలను ఒకేసారి నింగిలోకి పంపి ఆ పరీక్ష ద్వారా ఇస్రో చరిత్ర సృష్టించింది. శాటిలైట్లను నిర్దేశిత కక్ష్యలో విడిచిపెట్టిన తర్వాత.. ఆ రాకెట్‌కు చెందిన అప్పర్ స్టేజ్ పీఎస్4 కూడా కక్ష్యలోనే ఉండిపోయింది. ఆ స్పేస్ విడిభాగాన్ని ఎప్పటికప్పుడు ట్రాక్ చేశారు. ప్రస్తుత ఆర్బిటాల్ ఆల్టిట్యూడ్ తగ్గిపోయింది. భూ వాతావరణంలో ఉన్న ఆయస్కాంత శక్తి క్షీణించింది. అక్టోబర్ ఆరో తేదీన పీఎస్‌ఎల్వీ రాకెట్ రీ ఎంట్రీ ఇచ్చినట్లు ఇస్రో అధికారులు చెప్పారు. ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో ఆ రాకెట్ కూలినట్లు భావిస్తున్నారు.

# ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాబోధన

-మొదటిపేజీ తరువాయి

ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడించారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు.

**మూసీపై తప్పుడు ప్రచారం..**

బీఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం మూసీ ప్రక్షాళనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లాంటి వాళ్లు పదేళ్లపాటు అబద్ధాలు చెప్పిచెప్పి తమ లాగే



అందరూ ఉంటారని అనుకుంటున్నారు. మూసీపై క్యాబినెట్‌లో చర్చించే నిర్ణయం తీసుకున్నారా? అని జగదీశ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, చర్చ లేకుండా ఇంత పెద్ద నిర్ణయం ఎలా తీసుకుంటామని భట్టి మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఒక్కరే నిర్ణయాలు తీసుకున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అలాగే ఉంటుందని జగదీశ్ రెడ్డి అపోహపడుతున్నారని భట్టి విమర్శించారు. తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజాస్వామ్య ప్రభుత్వమని డిప్యూటీ సీఎం చెప్పారు. మూసీని శుద్ధి చేసి హైదరాబాద్ నడిబొడ్డున స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా సుందరీకరణ చేయబోతున్నట్లు ఆయన చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో మూసీ సుందరీకరణ చేస్తామని చెప్పి చేయలేదని, ఆ పార్టీ నేతలకు కమిట్మెంట్ లేదని భట్టి ఆరోపించారు. మూసీని సుందరీకరించి కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**డీపీఆరే సిద్ధం కాలే..**

మూసీ నిర్వాసితులకు ఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరగనీయబోమని ఉప ముఖ్యమంత్రి భట్టి స్పష్టం చేశారు. వారికి నివాసాలు ప్రభుత్వం నిర్దేశించిన చోట ఏర్పాటు చేస్తే జగదీశ్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పెద్దల్లా తాము ఎవరినీ కలవనీయకుండా గడీలలో లేమని ఎద్దేవా చేశారు. సలహాలు ఇవ్వాలంటే తమ ఎదుటకు వచ్చి ఇవ్వొచ్చని చెప్పారు. పచ్చ కామెర్లు ఉన్న వాళ్లకు లోకమంతా పచ్చగా కనపడుతుందని, బీఆర్ఎస్ నేతలు మాటలూ అలాగే ఉన్నాయంటూ భట్టి ధ్వజమెత్తారు. మూసీ ప్రక్షాళనకు రూ.1.50లక్షల కోట్లు ఖర్చంటూ ప్రచారం చేస్తున్నారని, అసలు అంత ఖర్చు చేస్తున్నట్లు ఇంకా నిర్ణయించలేదని ఆయన చెప్పారు. పనులకు సంబంధించి ఇంకా డీపీఆరే సిద్ధం కాలేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని హితబోధ చేశారు. మరోవైపు ఇటీవల వచ్చిన భారీ వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు భట్టి తెలిపారు. వరదల సమయంలో రేయింబవళ్లు కష్టపడి సేవలందించిన విద్యుత్ శాఖ సిబ్బందిని డిప్యూటీ సీఎం భట్టి అభినందించారు.

# రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం

-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. రాష్ట్రంలో, దేశంలో వాహనాలకు సంబంధించి 15 సంవత్సరాలు మనం వాడే వాహనాలు , 8 సంవత్సరాలు ప్రైవేట్ వాహనాలు స్క్రాపింగ్ పాలసీ తీసుకురావడం జరిగిందన్నారు.

**యునిసెఫ్ సహకారంతో...**

కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీలు అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేసే దానిపై జీవో తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. వాహనాల చెకింగ్‌కు సరైన విధానం అమలు జరగడం లేదని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ తీసుకొస్తున్నామన్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.8 కోట్లు ఖర్చు అవుతుందని... రాష్ట్రంలో 32 సెంటర్లు తీసుకొస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా సంవత్సరానికి లక్షా 60 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని తెలిపారు.

తెలంగాణలో కూడా రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలుపై ప్రత్యేక నిబంధనలు తీసుకొస్తున్నామన్నారు. రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కలిస్తున్నామని చెప్పారు. వచ్చే నెలలో



రోడ్డు సేఫ్టీ మంత్ ఉందని.. సిగ్నల్, జీబ్రా క్రాసింగ్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 8 వేల లైసెన్స్2లు రద్దు చేయబడ్డాయన్నారు.

**ఎవరైనా రూల్స్ పాటించాల్సిందే..**

"ప్రాణంపోతుంది.. ప్రాణం నుంచి రక్షించుకోవడానికి సుప్రీం కోర్టు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం.. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశం ఉండదు. వాహనాలు కొనుక్కున్నా... వారి పేరు మీద నమోదు చేసుకునే అవకాశం ఉండదు. ప్రాణ నష్టాన్ని అవేర్నెస్ క్రియేట్ చేయడం చిన్న పిల్లల స్థాయి నుంచి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలి. ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ వాహనాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. కొత్తగా 113 మంది వెహికిల్ ఇన్స్పెక్టర్లు నియామకాలు పూర్తి చేసుకొని విధుల్లోకి రాబోతున్నారు.. వారిని మరింతగా ఉపయోగించుకుంటాం. ఆర్టీసీలో ఎంవీఐ రూల్స్ అమలు అవుతున్నాయి. ఎక్కడ ఇబ్బంది లేదు. జీహెచ్ఎంసీలో ఉన్న వాహనాలు అయినా ఏదైనా రూల్స్ పాటించాల్సిందే. ప్రభుత్వ వాహనాలకు కూడా నిబంధనలు వర్తిస్తాయి.. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన రవాణా శాఖ అంశాలు ఇరు రాష్ట్రాల అధికారులు చర్చిస్తారు. టీఎస్ నుంచి టీజీకి మారినప్పుడు.. టీఎస్ వాహనాలు మళ్లీ టీజీగా మారుతాయని చెప్పలేదు. కొత్త వాహనాలు టీజీగా వస్తున్నాయి. నిబంధనలు ఉల్లఘించి వాహనాలు లైసెన్స్ రద్దు అయితే వాళ్ళు వాహనాలు కొనడానికి ఉండదు.. వాహనాలు నడపడానికి ఉండదు. మా డిపార్ట్‌మెంట్ నుంచే కాకుండా యూనిసెఫ్ వారితో కూడా అవగాహన కల్పిస్తున్నాం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# కమలంలో అందరూ అంతేనా

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేలు, ఎంపీలు గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారే ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని క్యాడర్ గుస్సా మీదున్నట్లు తెలుస్తోంది. ఉన్న ఎనిమిది మంది ఎమ్మెల్యేల్లో రెండు గ్రూపులు ఉన్నాయని, ఎంపీలలో కూడా అదే పరిస్థితి ఉందని పార్టీలో చర్చ నడుస్తోంది. ఇక పార్టీ కార్యక్రమాలను కూడా పూర్తిస్థాయిలో విజయవంతం చేయలేకపోతున్నారట. కనీసం పార్టీ సమావేశాలు పెడితే వచ్చేందుకు కూడా ప్రజాప్రతినిధులు ఇష్టపడటం లేదట. తాజాగా జేపీనడ్డా రాష్ట్ర నేతలతో మీటింగ్ ఏర్పాటు చేస్తే కూడా కొంతమంది ప్రజాప్రతినిధులు కావాలనే గైర్హాజరయ్యారని పార్టీలో టాక్ నడుస్తోంది. కొద్ది రోజుల క్రితం బీజేఎల్పీలో ప్రజాప్రతినిధులు సమావేశం అయ్యారు. ఆ భేటీలో రైతు రుణమాఫీపై దీక్ష చేయాలని డిసైడ్ చేశారు. అందరూ ఓకే అన్నప్పటికీ ఆ కార్యక్రమం నాలుగు సార్లు వాయిదా పడిందట. చివరకు దీక్ష చేసినా ప్రజాప్రతినిధులందరూ హాజరు కాలేదు. సీనియర్లు, కీలక నేతలు కూడా ఈ దీక్షకు మొహం చాటేయడంతో పార్టీలో ఏం జరుగుతోందన్న చర్చ మొదలైంది.ఇక పార్టీ నేతలకు, ప్రజాప్రతినిధుల మధ్య కూడా గ్యాప్ పెరిగిందన్న చర్చ కూడా ఉంది. పార్టీ తమకు కనీస గౌరవం ఇవ్వడం లేదని తమ సన్నిహితుల దగ్గర చెప్పుకుంటున్నారట ప్రజాప్రతినిధులు. పార్టీ కార్యక్రమాలకు తమను ఆహ్వానించడం లేదని.. తాము అందుబాటులో ఉన్నా పిలవడం లేదన్న బాధలో ఉన్నారట. ప్రజాక్షేత్రంలో గెలిచి వచ్చినా పార్టీలో మాత్రం గెలవలేకపోతున్నామన్న భావనలో ఉన్నారని చర్చ జరుగుతోంది.ప్రజాక్షేత్రంలో గెలవలేని నేతలు పార్టీ పదవుల పేరుతో తమపై పెత్తనం చేయడం ఏంటంటూ అసంతృప్తితో ఉన్నారట ప్రజాప్రతినిధులు. ఇక కొందరు ప్రజాప్రతినిధుల తీరుపై పార్టీ గుర్రుగా ఉన్నట్టు సమాచారం. మరోవైపు నేతలు పార్టీ బలోపేతం కోసం పనిచేయకుండా వ్యక్తిగత ఇగోలకు పోయి పార్టీని మరింత ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టడంపై జాతీయ నాయకత్వం ఆరా తీసినట్టు తెలుస్తోంది.నేతలంతా ఒకరిపై ఒకరు చాడీలు చెప్పుకునేందుకు ఢిల్లీ బాట పడుతున్నారని పార్టీ ఆఫీస్‌లో చర్చ నడుస్తోంది. దీంతో జాతీయ నాయకత్వం వారికి సర్దిచెప్పేందుకు ప్రయత్నాలు చేస్తోందని సమాచారం. కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికల బిజీలో ఉన్న జాతీయ నాయకత్వం.. త్వరలోనే రాష్ట్ర నేతలను సెట్ చేసేందుకు రంగంలోకి దిగబోతుందని అంటున్నారు కొంతమంది నేతలు.

# 10న ట్యాంక్‌బండ్‌పై 10వేలమందితో సద్దుల బతుకమ్మ వేడుకలు

హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఈ నెల 10న దాదాపు 10వేల మంది మహిళలతో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. సద్దుల వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధశాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. గురువారం సాయంత్రం 4 గంటల నుంచి సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల స్మారక కేంద్రం నుంచి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్‌బండ్ వద్దకు చేరుకుంటారన్నారు. వేలాది మంది కళాకారులు కళారూపాలతో ర్యాలీగా వస్తారన్నారు. ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్‌ల నుంచి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్, లేజర్ షో ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని 150 ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడంతో పాటు పలు జంక్షన్లను విద్యుద్దీపాలతో అలంకరించినట్లు చెప్పారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని



అధికారులను ఆదేశించారు. ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బండ్ వద్ద ఉన్న చిల్డ్రన్స్ పార్క్‌లోని బతుకమ్మ ఘాట్‌తో పాటు నెక్లెస్ రోడ్డులో బతుకమ్మల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాటు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను కోరారు. సాయంత్రం 5.30 నుంచి 7.30 గంటల మధ్య ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని చెప్పారు. అమరవీరుల స్మారక కేంద్రం నుంచి ట్యాంక్‌బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రతీశాఖ ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సీఎస్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు వాణి ప్రసాద్, దాన కిశోర్, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు, హైదరాబాద్ సీపీ ఆనంద్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, జీహెచ్ఎంసీ కమీషనర్ ఆమ్రపాలి కాటా, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత, వివిధశాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మెరిట్‌కూ దక్కలేదు!

**హైదరాబాద్ :** డీఎస్సీ పరీక్షల విభాగం అధికారుల నిర్లక్ష్యంతో ఇద్దరు క్వాలిఫైడ్ అభ్యర్థులకు నిరాశ ఎదురైంది. పరీక్షలో మెరిట్ ర్యాంకు సాధించామని.. ఇన్నాళ్లూ కలలు కన్న ఉద్యోగం తప్పకుండా వస్తుందని ఆశల పల్లకిలో ఊరేగుతున్న వారి ఆశలు అడియాసలయ్యాయి. "సారీ.. మీ అర్హత ఇక్కడ చెల్లు బాటు కాదు" అంటూ అధికారులు చెప్పి వెనక్కి పంపించడంతో బోరున విలపిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తమకు ప్రభుత్వ ఉద్యోగం వస్తే జీవితాంతం సంతోషంగా ఉండొచ్చని భావిస్తున్న సమయంలోనే దేవుడు దానిని దూరం చేశాడని కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ ఏడాది జూలై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. హైదరాబాద్(%ఎఎవత్ఝుఝు%) జిల్లాలో స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పండిట్, ఎస్‌జీటీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటీ) కేటగిరీల్లో 878 ఖాళీలకు పరీక్షలు నిర్వహించారు. ఆయా పోస్టులకు 27,360 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 1:3 ప్రాతిపదికన 2,634 మందిని ఎంపికచేశారు. డీఎస్సీలో మెరిట్ సాధించిన అభ్యర్థులకు సంబంధించిన సర్టిఫికెట్ల పరిశీలన ఈనెల 1 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించారు. ప్రభుత్వ మోడల్ ఆలియా హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పండిట్లు, ఆబిడ్స్‌లోని మహబూబియా బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్‌జీటీలు, పీఈటీల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేశారు. ఇద్దరు మహిళా అభ్యర్థుల అర్హతను తిరస్కరించడంతో బోరున విలపిస్తున్నారు. నిర్మల్ జిల్లాకు చెందిన యాస్మిన్ ఖానమ్ హైదరాబాద్ జిల్లాలో ఓపెన్ కేటగిరీలో ఖాళీగా ఉన్న 8 ఉర్దూ లాంగ్వేజ్ పోస్టుల నోటిఫికేషన్‌ను చూసి దరఖాస్తు చేసుకుంది. పరీక్షలో ఆమె 78.37 మార్కులతో జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించింది. సర్టిఫికెట్ల పరిశీలన నేపథ్యంలో ఆమెకు ఎలాంటి సమాచారం రాకపోవడంతో ఈనెల 2న సంబంధిత కేంద్రానికి వచ్చి ఆరా తీసింది. హైదరాబాద్ జిల్లాలో నాన్‌లోకల్ పోస్టులు లేకపోవడంతో మీరు అర్హత సాధించలేకపోయారని అధికారులు చెప్పడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది. ఓపెన్ కేటగిరీలో ఉన్న మొత్తం పోస్టుల్లో 95 శాతం లోకల్, 5 శాతం ఓపెన్ కేటగిరీ ఉంటుందని.. మొత్తం 11 పోస్టులు నోటిఫికేషన్‌లో చూపించి ఉంటే మీరు తప్పకుండా ఉద్యోగానికి ఎంపికయ్యేవారని అధికారులు చెప్పినట్లు ఆమె తెలిపారు. నగరంలోని కాళీమందిర్ ప్రాంతానికి చెందిన రాజేశ్వరి ఎస్‌జీటీ కేటగిరీలో 1:3 కింద ఎంపికైంది. ఈనెల 2వ తేదీన సర్టిఫికెట్ల పరిశీలనకు వెళ్లగా ఆమెకు నిరాశ ఎదురైంది. డీఈడీ కింద ఆమె చదివిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ సర్టిఫికెట్ చెల్లుబాటు కాదని చెప్పడంతో అక్కడే గుండెలవిసేలా రోదించింది. డీఎస్సీలో తనకు వచ్చిన 65.38 మార్కులతో ఉద్యోగం వస్తుందని భావించానని, అంతలోనే డీఈడీ ట్రైనింగ్ సర్టిఫికెట్ చెల్లదని చెప్పడంతో ఏం చేయాలో తెలియడం లేదని ఆమె విలపిస్తూ చెప్పారు.

**డీఎస్సీ విభాగం నిర్లక్ష్యంతో..**

వివిధ కేటగిరీల్లో ఖాళీగా ఉన్న పోస్టుల కోసం లోకల్, నాన్‌లోకల్ కింద అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటున్న సమయంలోనే వారి స్థానికత, సర్టిఫికెట్లను డీఎస్సీ విభాగం పరిశీలించాలి. అయితే సంబంధిత విభాగం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే తప్పిదాలు జరిగాయని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మండిపడుతున్నారు. అర్హత లేనివారి దరఖాస్తులను ముందుగానే తిరస్కరించి ఉంటే ఇలాంటి పరిస్థితి ఎదురయ్యేది కాదన్నారు. దరఖాస్తుల స్వీకరణను సరిగా పట్టించుకోకపోవడంతోనే తప్పిదాలు జరిగాయన్నారు. ఏది ఏమైనా టీచర్ ఉద్యోగం కోసం కంటిమీద కునుకు లేకుండా కష్టపడిన ఇద్దరు అభ్యర్థులకు అధికారుల నిర్లక్ష్యం శాపంగా మారిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

## రేవంత్ సర్కార్ తమకు నమ్మక ద్రోహం చేసింది

**హైదరాబాద్ :** రేపు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మందకృష్ణ ప్రశ్నించారు. వర్గీకరణ చేయకుండానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా జిల్లా కేంద్రాల్లో రేపు భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించి, ధర్నా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రాల్లోని అంబేద్కర్ విగ్రహాల నుంచి కలెక్టర్లేట్ల వరకు ర్యాలీలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు అందించాలి. హైదరాబాద్ నగరంలో ట్యాంక్ బండ్ నుంచి బషీర్‌బాగ్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు మందకృష్ణ మాదిగ తెలిపారు. రేవంత్ సర్కార్ తమకు నమ్మక ద్రోహం చేసిందని మందకృష్ణ ధ్వజమెత్తారు. మాదిగలకు సీట్లు తగ్గడానికి కూడా రేవంత్ రెడ్డినే కారణం అన్నారు. ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగ నియామకాలు చేపడుతున్నారు. అసెంబ్లీలో ప్రకటించిన మాదిరిగా.. రేవంత్ రెడ్డి అన్ని ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ గ్యారెంటీల గారడీని హర్యానా ప్రజలు విశ్వసించలేదు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ చేసిన మోసాన్ని హర్యానా ప్రజలు నిశితంగా గమనించారు. ఆ ప్రభావం ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనబడిందని హరీశ్‌రావు తెలిపారు. ఈ ఫలితాలు చూసిన తర్వాత అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రతీకార రాజకీయాలు, దృష్టి మళ్లింపు రాజకీయాలు మానుకొని, ఆరు గ్యారెంటీలను, 420 హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కశ్మీర్‌లో బీజేపీని విశ్వసించలేదు.. హర్యానాలో కాంగ్రెస్‌ను విశ్వసించలేదు. రెండు జాతీయ పార్టీల పట్ల ప్రజల్లో విముఖత ఉన్నదనేది సుస్పష్టం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**కాంగ్రెస్ గ్యారెంటీలు అబద్ధమని హర్యానా ప్రజలు గ్రహించారు**

హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గ్యారెంటీల పేరుతో కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఆ విషయాన్ని హర్యానా ప్రజలు గ్రహించారు అని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల ఫలితాల తర్వాత కొన్ని అంశాలు స్పష్టంగా తెలిశాయి. 2029లో బీజేపీ, కాంగ్రెస్ మేజిక్ ఫిగర్‌కు దూరంగా ఉంటాయి. తదుపరి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకం. దశాబ్దం అంతకంటే ఎక్కువ కాలమే ఈ పరిస్థితి కొనసాగొచ్చు. గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. కర్ణాటక( 5 గ్యారెంటీలు), హిమాచల్ ప్రదేశ్( 10 గ్యారెంటీలు), తెలంగాణ ( 6 గ్యారెంటీలు) ప్రజలను గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసింది. కాంగ్రెస్ గ్యారెంటీలు అబద్ధమని హర్యానా ప్రజలు గ్రహించారని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## తెలంగాణలో కుల గణన విధివిధానాల పై కసరత్తు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల గణన చేయడానికి వేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయి.కుల గణన పై షెడ్యూల్ ఖరారు చేయడానికి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో సెక్రటేరియట్ లోని ఛాంబర్ లో కీలక సమావేశం జరిగింది. సమావేశంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తో పాటు ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు, సభ్యులు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం బీసీల్లో రిజర్వేషన్స్ ఖరారు చేయడానికి బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఇప్పటికే కుల గణన కోసం అసెంబ్లీలో, క్యాబినెట్ లో కూడా తీర్మానం చేసింది. అయితే కుల గణన ఎలా చేయాలి అనే దానిపై అధికారులతో చర్చించారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో చేసిన కుల గణన పై అధ్యయనం చేశారు. కర్ణాటక, బీహార్, ఆంధ్రప్రదేశ్ లో చేసిన కుల గణన పై సమావేశంలో చర్చించారు. కర్ణాటక లో బీసీ కమిషన్ చేసిన సర్వే , బీహార్ లో జీఏడి ద్వారా చేసిన సర్వే ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీ రాజ్ ద్వారా సర్వే చేసిన అంశాల పై చర్చించారు. అక్కడ డోర్ టూ డోర్ పూర్తి స్థాయి సర్వే నిర్వహించారు. ఇందులో మూడు రాష్ట్రాల్లో చేసిన బెస్ట్ పాలసీ నీ తీసుకొని ఇక్కడ అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. మరోవైపు ఎస్సి వర్గీకరణ కు సుప్రింకోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడం ప్రభుత్వం వర్గీకరణ మీద సబ్ కమిటీ సమావేశాలు కొనసాగుతుండటంతో కుల గణన సర్వే నివేదిక ఎస్సి వర్గీకరణ కు కూడా అవసరం ఉంటుంది కాబట్టి పూర్తి స్థాయి కులాల గణన చేసి వారికి అవసరమైన డేటా తీసుకునేలా చేసే అంశం పై చర్చించారు. రిపోర్ట్ పారదర్శకంగా ఉండడానికి ఇరు శాఖలకు సంబంధం లేకుండా కుల గణన జీఏడీ లేదా పంచాయతీ రాజ్, రెవెన్యూ లో దేని ద్వారా చెపించాలనే దానిపై రెండు రోజుల్లో సీనియర్ మంత్రులతో ప్రభుత్వం కీలక సమావేశం ఏర్పాటు చేయనుందని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కుల గణన కు సీనియర్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలో మానిటరింగ్ చేసేలా చూడాలని సూచించారు.

# భట్టికి జగదీశ్వర్ రెడ్డి సవాల్

**హైదరాబాద్ :** మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై ఆయన మండిపడ్డారు. బహిరంగ సవాల్ కూడా విసిరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. హైడ్రా కూల్చివేతలతో ఇప్పటికే రూ. వెయ్యి కోట్లకు పైగా ప్రజల ఆస్తులకు నష్టం వాటిల్లింది. రూ. వందల కోట్లు కొల్లగొట్టి కడుపులు నింపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. హుస్సేన్ సాగర్, మూసీ పాపాలకు కాంగ్రెస్ కారణం కాదా? భట్టి విక్రమార్క తాజాగా ప్రకటించిన జాబితా ప్రకారం ప్రభుత్వానికి అక్రమ నిర్మాణాలను కూల్చే దమ్ముందా..? చెరువుల విషయంలో భట్టి విక్రమార్క చర్చకు సిద్ధమా..? గూగుల్ మ్యాప్స్ ఫీచర్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి చెరువుల పరిస్థితి ఎలా ఉందనేదానిపై చర్చిద్దామా..? అంటూ ఆయన సవాల్ విసిరిరారు. 'హైడ్రా, మూసీ వార్ కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు చేస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు వరుసబెట్టి విమర్శలు చేస్తున్నారు. తాము కట్టిన ప్రాజెక్టులతో నీళ్లివ్వడం చేత కావట్లేదని, ఆఖరికి



కరెంట్, మంచి నీళ్లు కూడా సర్కారు ఇవ్వలేకపోతోంది. కానీ, లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణ చేస్తామంటూ డ్రామాలు చేస్తున్నారు. మూసీ నీళ్లను మురికి నీళ్లుగా మార్చిన పాపంమీదే. మూసీ, హైదరాబాద్ చెరువుల కబ్జాలపై చర్చకు సిద్ధమా?. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ప్రాజెక్టులను కూలగొట్టే దమ్ము భట్టి విక్రమార్కకు, సీఎం రేవంత్ రెడ్డికి ఉందా?. అబద్ధాల్లో భట్టి సీఎంనే మించిపోతున్నారు.అంతేకాదు, డబ్బుల సంపాదనలో నూ రేవంత్ రెడ్డితో భట్టి పోటీ పడుతున్నారురు. మూసీ ప్రణాళిక భట్టి దగ్గర ఉంటే చూపించాలని ఛాలెంజ్ విసురుతున్నా. బడే భాయ్ నోట్ల రద్దుతో ఎలాంటి తప్పు చేశారో, చోటా భాయ్ హైడ్రా అంటూ అదే తప్పును రిపీట్ చేస్తున్నారు. ఢిల్లీకి కప్పం కట్టేందుకే మూసీ సుందరీకరణ డ్రామాను తెరపైకి తెచ్చారు. మూసీ ప్రక్షాళన పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించింది. ఇందుకోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 16,500 కోట్లతో డీపీఆర్ తయారు చేశాం. హైడ్రా, మూసీ అంశాల్లో ప్రభుత్వంపై ప్రజలు మండిపడుతున్నారు. ప్రజలు మాట్లాడినా, ప్రశ్నించినా కేసులు పెడుతున్నారు. ఎంతోమంది నియంతల్ని చూసిన తెలంగాణ ఇది, రేవంత్ రెడ్డి ఓ లెక్కా..?. కేసులు పెట్టి జైల్లో వేస్తే ప్రజలు మాట్లాడటం మానేస్తారు అనుకుంటే అంతకన్నా మూర్ఖత్వం మరొకటి ఉండదు. సోషల్ మీడియా పిల్లలకే భయపడుతున్న రేవంత్‌కు కేసీఆర్ కావాల్నా.. ఫస్ట్ వాళ్లకు సమాధానం చెప్పమనండి' అంటూ మాజీమంత్రి వ్యాఖ్యానించారు.

## హైదరాబాద్ లో రూ. 1 కోటి పలుకుతున్న కిలో డ్రగ్..



**హైదరాబాద్ :** తెలంగాణలో బహిరంగ మార్కెట్లో ఎంఫిట మైన్ ముడి ధరలు కిలో రూ. 1 కోట్ల నుంచి రూ. 2 కోట్ల వరకూ పలుకుతున్నట్లు పోలీసులు సోమవారం తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం. డిమాండ్ ను బట్టి దళారులు ఈ ధరలను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ముడి సరుకును ల్యాబ్ కు తరలించి ఎండీఎం తయారీకి ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. కూకట్పల్లి లో ఎంఫిటమైన్ తయారీ చేస్తున్న వారిని అరెస్టు చేయడంతో వివరాలు వెలుగులోకి వచ్చాయి.

## పోలీసుల ఆధ్వర్యంలో జాబ్ మేళ

**మహబూబాబాద్ :** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మహబూబాబాద్ జిల్లాలోని ఎ బి పంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ తెలిపారు. గూడూరు సిఐ బాబూరావు గూడూరు కొత్తగూడ గంగారాం మండలాలకు చెందిన నిరుద్యోగ యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళా నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ థర్డ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 50 కంపెనీలకు పైగా పాల్గొంటాయని, కనీస వేతనం రూ.12 వేల నుంచి ఉంటుందన్నారు. పదో తరగతి, ఇంటర్, డిప్లమా, ఐటీఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, పార్మసీ విద్యార్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాబ్ మేళా కు వచ్చే యువకులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయటం జరిగిందని సిఐ బాబూరావు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు


**నల్గొండ :** నల్లగొండ జిల్లా పరిధిలోని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నాగార్జునసాగర్ లోని తన నివాసంలో.. కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి.. అందరికీ ధన్యవాదములు తెలిపారు. తన జన్మదినం సందర్భంగా.. శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ జైవీర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజలు బీఆర్ఎస్‌కి సీఆర్ఎస్ ఇచ్చారు

**సిద్దిపేట :** గజ్వేల్ నియోజకవర్గంలో మెదక్ ఎంపి రఘునందన్ రావు సమక్షంలో ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరికలు జరిగాయి. రఘునందన్ రావు మాట్లాడుతూ గజ్వేల్ లో మాజీ సీఎం కేసీఆర్ కనిపించడం లేదంటూ లొల్లి మొదలయ్యింది. ప్రతిపక్ష నాయ కుడిగా కేసీఆర్ కి 38 మందిని గెలిపిస్తే ఒకరోజు ఆయన జనాల కోసం కొట్లాడలేదు. ప్రజలు బీఆర్ఎస్ కి సీఆర్ఎస్ ఇచ్చారు...మళ్ళీ బీఆర్ఎస్ రావాలని ప్రజలు కోరుకోవట్లేదని అన్నారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ రెండు పార్టీలు బొమ్మ బొరుసుల్లాంటివి. ఆ పార్టీ నుంచి ఈ పార్టీ, ఈ పార్టీ నుంచి ఆ పార్టీలో వలసలు కొనసాగుతూంటాయి. బీజేపీ నుంచి గెలిచిన ఒక్క ఎమ్మెల్యే కూడా పార్టీ మారలేదు. పదేళ్లలో బీఆర్ఎస్ ఎంత బదనం అయ్యిందో పది నెలల్లోనే కాంగ్రెస్ అంతా బదనం అయ్యింది. హర్యానాలో బిజెపి పార్టీ ఓడిపోతుందని ఎగ్జిట్ పోల్స్ చెప్పాయి కానీ డబ్బాలు ఓపెన్ చేస్తే బిజెపి ముందంజ లోఉంది. జమ్మూ కాశ్మీర్ లో బిజెపి పార్టీ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఏదగడానికి మన అధ్యక్షుడు కిషన్ రెడ్డి కృషి చేశారు. తెలంగాణలో ఒక్కసారి బిజెపి అధికారంలోకి వస్తే హర్యానాలాగా మళ్ళీ మళ్ళీ మన ప్రభుత్వమే వస్తుందని అన్నారు.

# డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి విశేష స్పందన

**ప్రయాణికుల సమస్యలపై స్పందించిన మంథని బస్సు డిపో డీఎం శ్రావణ్ కుమార్**



**మంథని :** మంథని బస్సు డిపోలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి మంథని నియోజకవర్గం వ్యాప్తంగా ప్రయాణికులు, ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఇట్టి కార్యక్రమంలో 11 మంది ప్రయాణికులు తమ సమస్యలను, సూచనలను, సలహాలను తెలియజేశారు. ప్రజలు ఫోన్ ద్వారా అడిగిన ప్రశ్నలకు, సమస్యలపై మంథని బస్ డిపో మేనేజర్ వి. శ్రావణ్ కుమార్ స్పందించి జవాబులు అందజేశారు. ముఖ్యంగా ఇద్దరు ప్రయాణికులు జమ్మికుంట మరియు బోర్ల గూడెం రూట్లలో పాత సర్వీసులను పునరుద్దరించమని డిఎం ను అడుగగా కొత్త బస్సులు వచ్చిన పిదప పై అధికారుల సూచనలు మేరకు కొత్త సర్వీసులు ఆపరేటర్ చేస్తామని చెప్పారు. రాత్రి 9 గంటల తర్వాత కరీంనగర్ నుండి మంథనికి బస్సులు ఉండే విధంగా చూడమని కోరగా ఇప్పుడు ఉన్న సర్వీసుల సమయం చూసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని చెప్పారు. అదేవిధంగా సెంటినరీ కాలనీ లో మూడు స్టాప్ ల వద్ద సూపర్ లగ్జరీ సర్వీసును ఆపమని ఒక ప్రయాణికుడు కోరగా ఎక్స్ప్రెస్ ,పల్లె వెలుగు బస్సులు మూడు చోట్ల ఆగుతున్నవని, సూపర్ లగ్జరీ కూడా రెండు చోట్ల ఆగు విధంగా సిబ్బందికి సూచనలు ఇస్తామని చెపారు. మంథని తాడిచర్ల రూట్ లో ఇప్పుడు నడిచే రెండు బస్సులు కాకుండా ఇంకా రెండు సర్వీసులు కోరగా కొత్త బస్సులు వచ్చాక ఇంకొక సర్వీస్ ఆపరేట్ చేసే విధంగా చూస్తామని చెప్పారు.

# సామాన్యుడికి దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు

**ఏకంగా రూ.100 కు చేరువలో..?**



**హైదరాబాద్ :** అకాల వర్షాల వలన మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలపై పెను భారం పడుతోంది. వారి స్తోమత లో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో పూట గడవని స్థితిలో ఉన్నారు. ఇప్పుడు కూరగాయాల ధరలు పెరగడంతో జనాలు ఒక్కసారిగా అవాక్కవుతున్నారు. కొందరైతే కూరగాయాల కొనేందుకు ధైర్యం రాక ఉట్టిచేతులతో ఇంటి దారి పడుతున్నారు. ధరలు ఎప్పుడు తగ్గుతాయా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు. వర్షాల వలన దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ క్రమంలో కూరగాయాల ధరలు ఏకంగా రూ.100కు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమోటా రూ.100 పలుకుతోంది. ఏపీ, తెలంగాణలో గత వారం ఉల్లి కేజీ రూ.60 ఉండగా.. ఇప్పుడు రూ.80కి చేరింది. టమోటా గతవారం కేజీ రూ.50 నుంచి60 మధ్యలో ఉండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.100 పలుకుతుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో రూ.80 నుంచి 90 మధ్య పలుకుతోంది. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయాలు రూ.100 చేరువ కావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఇంటింటికి సురక్షిత నీటిని అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీ నగర్ లోని నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ప్రతి రోజు జరుగుతున్న నీటి సరఫరా, మంచినీటి పరీక్షల నిర్వహణ మరియు నీటి శుద్ధి ప్రక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు సురక్షిత, శుభ్రమైన నీటిని అందించేందుకు ఈ కేంద్రం నుండి ప్రతి రోజు 30 ఎం.ఎల్.డి నీటిని గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి, చిట్యాల, టేకుమట్ల, మొగళ్లపల్లి భూపాలపల్లి మండలాల్లో 196 ఆవాసాలకు శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గొల్ల బుద్దారం మంచినీటి శుద్ధి కేంద్రం నుండి ప్రతి రోజు 9.ఎం.ఎల్.డి నీటిని మల్హర్, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని ఆవాసాలు కలిపి మొత్తం 15 ఆవాసాలకు, అలాగే కోనంపేట నీటి శుద్ధి కేంద్రం నుండి మల్హర్, భూపాలపల్లి మండలాల్లోని 23 ఆవాసాలకు సురక్షిత శుద్ధి చేసిన మంచినీటి సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు.

ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించడం ప్రధాన బాధ్యతని, ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రిజర్వాయర్లు నుండి తీసుకున్న నీటిని నీటి శుద్ధి కేంద్రాల్లో శుభ్రపరచి, అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా మంచినీటి సరఫరా వస్తే ట్యాంకర్లు ద్వారా మంచినీటి సరఫరా చేయాలని అన్నారు. సెంట్రల్ లాబ్ ఏర్పాటు ద్వారా జిల్లా పరిధిలోని అన్ని నీటి శుద్ధి కేంద్రాల పరీక్షలు నిర్వహణకు సెంట్రల్ లాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. ప్రతి రోజు క్రమం తప్పక మంచినీటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షలు నిర్వహణ వివరాలు రిజిస్టర్లలో నమోదులు పరిశీలించారు. ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్ శాఖల ద్వారా చేపడుతున్న రహదారుల నిర్మాణాల్లో మంచి నీటి పైపు లైన్లు దెబ్బతింటున్నాయని ఆయా శాఖల అధికారులు రహదారుల నిర్మాణం చేపట్టు సమాచారాన్ని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులకు ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారులు రహదారుల నిర్మాణాల ప్రతిపాదనలు రూపకల్పనలో మిషన్ బగీరథ వ్యయాన్ని చేర్చాలని సూచించారు. మంచినీటి సరఫరాకు అవసరమయ్యే నిధులు కొరకు ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి వివిధ అంశాలను పర్యవేక్షించి, సమర్థవంతమైన నిర్వహణ అలాగే నీటి నాణ్యతకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి వాటి ఆచరణీయతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ మాణిక్యాలరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నళిని, డిఈ సంధ్యారాణి, ఏ ఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ సహకార ఉద్యోగి మృతి



**వాస్తవ నేస్తం,భీంపూర్:** మండలంలోని కారంజి టీ చెందిన సహకార ఉద్యోగి కర్నెవార్ గణేష్(52) ఈ నేల 4న విధులకు హాజరయ్యే క్రమంలో కోడద్ వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.హైదరాబాద్ కిమ్స్ లో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు.ఆయనకు భార్య,పిల్లలు ఉన్నారు.. డీసీసీబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి,మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి,సీఈఓ కేశవ్,మేనేజర్ రవి,జిల్లాలోని బ్యాంకు మేనేజర్ లు సిబ్బంది అంత్యక్రియల్లో పాల్గొన్నారు.. శాఖాపరంగా అంత్యక్రియల కోసం రూ.10 వేలు అందజేశారు.కాగా రైతులకు మంచి సేవలందించి గణేష్ అకాలమరణం పై గ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు



**వాస్తవనేస్తం,బజార్హతనూర్:** మండలంలోని భూతాయి(బి) గ్రామపంచాయతీలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు మాజీ ఎంపీపీ ఫారెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి గ్రామంలో గల యువత తమ సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో నానం రమణ అలక గణేష్ పాటిల్ దినేష్ గ్రామంలోని యువత తదితరులు పాల్గోన్నారు.

## కోడలు కేసు...

## హైదరాబాద్ వచ్చి కుటుంబం ఆత్మహత్య యత్నం

**హైదరాబాద్ :** కోడలు వేధింపులను కారణంగా చూపుతూ.. అత్తింటి కుటుంబ సభ్యులు మొత్తం ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన సికింద్రాబాద్‌లో వెలుగుచూసింది.హోటల్‌లోని మూడవ అంతస్తు రూం నెంబర్ 308లో ముగ్గురు అపస్మారక స్థితిలో పడి ఉండటంతో హోటల్ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాజ్ త్రి స్టార్ హోటల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.స్పాట్‌ని పరిశీలించిన పోలీసులు అపస్మారక స్థితిలో ఉన్న ముగ్గురిని యశోద ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు యత్నించిన ముగ్గురు కొత్తగూడెం భద్రాద్రి జిల్లాకు చెందిన తండ్రి నారాయణ, తల్లి పద్మావతి , కొడుకు సృజన్‌గా గుర్తించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 14న కొడుకు సృజన్‌కు వివాహం చేశారు పెద్దలు.కొద్ది రోజులు సాఫీగా సాగిన వీరి జీవితంలో అభిప్రాయ బేధాలు మొదలయ్యాయి. దీంతో కోడలు కావ్య భద్రాద్రి జిల్లాలోని చెంచిపల్లి పోలీస్ స్టేషన్‌లో భర్తపై ఫిర్యాదు చేసింది. కంప్లైంట్ తీసుకున్న పోలీసులు సృజన్‌పై 498 ం కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. కుటుంబ సభ్యులు అందరు కోడలు కావ్యకి నచ్చ చెప్పే ప్రయత్నం చేసినా.. తను పట్టు వీడలేదు. దీంతో మనస్తాపం చెందిన ముగ్గురు సికింద్రాబాద్ చేరుకుని తాజ్ త్రి స్టార్ హోటల్‌లో దిగారు. తరువాత ముగ్గురు కలిసి కోడలికి ఫోన్ చేసి సూసైడ్ చేసుకుంటున్నట్లు చెప్పారు.అవమానం భరించలేమంటూ జ్యూస్‌లో మత్తు మందు కలిపి తాగారు. అపస్మారక స్థితిలో ఉన్న ముగ్గురిని హూటల్ యాజమాన్యం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే వీరిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ముగ్గురి పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉన్నట్లు తెలిసింది.

## పల్లె దవాఖానాతో ప్రజలకు మెరుగైన వైద్యం

**జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**జగిత్యాల :** పల్లె దవాఖానా తో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామంలో 20 లక్షలతో పల్లె దవాఖాన నిర్మాణానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో సైతం నాణ్యమైన వైద్యం అందాలి అన్నది తెలంగాణా సర్కార్ లక్ష్యం అన్నారు.. గ్రామాల్లో లేఅవుట్ ప్రకారంగా చట్ట ప్రకారంగా నిర్మాణాలు చేపట్టాలని, మాస్టర్ ప్లాన్ విషయంలో ఎలాంటి అపోహాలు వద్దు,రైతులకు అండగా ఉంటాం అన్నారు.జగిత్యాలకి అతి దగ్గరగా ఉన్న,అభివృద్ధి చెందుతున్న గ్రామం తిప్పన్న పెట్ అన్నారు. అర్బన్ మండలం 5 గ్రామాలతో చిన్న గా మారింది.మళ్ళీ మండలాన్ని రి ఆర్గనైజ్ చేయాలన్నారు. ప్రజా ప్రతినిదులు లేని ఈ సమయం లో అధికారులు గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పారదర్శకంగా అర్హులకు అవకాశం కల్పించాలన్నారు.మెడికల్ హబ్ గా జగిత్యాల మారిందన్నారు.. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ములసపు లక్ష్మి,మాజీ సర్పంచ్ జయ రాజలింగం, రౌతు గంగాధర్, డీఈ మిలింద్,ఎంపీవో వాసవి,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ దామోదర్ రావు,మాజీ జడ్పీటీసీఎల్లారెడ్డి,నాయకులు బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి,నారాయణ రెడ్డి, బోనగిరి నారాయణ,వజ్రమ్మ, గడ్డం నారాయణ రెడ్డి, గోడిషెల గంగాధర్,మూలసపు మహేష్,శేఖర్,సద్దాం,రవి, యోహాన్,వైద్య సిబ్బంది, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలపై తాహశీల్దార్ పిర్యాదు

**వరంగల్ :** బతుకమ్మ ఆట స్థలం పరిశీలనకు వెళ్లిన వరంగల్ తహశీల్దార్ ను ఎస్సార్ నగర్ కాలనీవాసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ఎస్సార్ నగర్ బతుకమ్మ ఆటస్థలం పరిశీలనకు తహశీల్దార్ ఇక్బాల్ వెళ్లారు. తనిఖీ పేరుతో ఇల్లు కూల్చి వేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారం చేసారు. అసత్య ప్రచారం చేసి స్థానిక లీడర్లు, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తహశీల్దార్ ఆరోపణ. విధులు అడ్డుకున్న వారిపై ఏనుమాముల పోలీస్ స్టేషన్ లో వరంగల్ తహశీల్దార్ ఇక్బాల్ ఫిర్యాదు చేసారు.

## అభివృద్ధి పనులకు భూ కేటాయింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అభివృద్ధి పనులకు భూ కేటాయింపులపై అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**మంథని :** మంథనిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో మంథని అభివృద్ధి పనులకు భూ కేటాయింపులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.మంథనిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి పనులకు గుర్తించిన ప్రభుత్వ భూములను సంబంధిత శాఖలకు బదలాయించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com